PRGI REGN NO: APTEL/26/A3695

నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE

TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :107 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : శుక్రవారం - 02 అక్టోబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:107 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: FRIDAY 02 OCTOBER 2026 PAGES: 04 RS:01/

బీసీలకు అండగా నిలిచింది.. యువత ఆకాంక్షలకు ప్రతీక

నిలిచేది మేమే... యూపీఎస్సీ

- 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో అప్పీల్
- రిజర్వేషన్లు అడ్డుకునేలా కోర్టుల్లో గొడ్డలి పార్టీ పిటీషన్లు
- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రేపు శ్రీకారంసంక్షేమం
- అభివృద్ధి సుపరిపాలనతో ప్రతిచోటా ఫలితాలు
- రేపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం



రేపల్లె, 1(నేటి మినిట్ టు మినిట్): బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది... నిలిచేది తామేనని ముఖ్యమమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బీసీలకు చేయూతను అందించే విషయంలో ఎక్కడా రాజీ పడబోమని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మిగతా2లో...

- ప్రతి ఉద్యోగి పేదల ఆవేదనను అర్థం చేసుకోవాలి ● సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల లక్ష్యం ● దిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ● స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని



న్యూఢిల్లీ,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, మిగతా2లో...



పైలట్ స్మిత్ మచ్చర్‌కు 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'

- 174 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన ధైర్యసాహసాలకు గౌరవం

గుజరాత్,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న విమానంలో జరిగిన ఘటనలో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం మిగతా2లో...

విజయవాడలో బిజేపీ పధాదికారుల సమావేశం

- హాజరైన ఆంధ్రప్రదేశ్ బిజెపి ఇంఛార్జి అరవింద్ బదౌరియా, సహ ఇంఛార్జి వనతి శ్రీనివాసన్



విజయవాడ, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ అధ్యక్షతన బిజెపి పదాదికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంకు అతిధి లుగా ఆంధ్రప్రదేశ్ బిజెపి ఇంఛార్జి అరవింద్ బదౌరియా, సహ ఇంఛార్జి వనతి శ్రీనివాసన్ హాజరయ్యారు మంత్రి సత్యకుమార్ యాదవ్, దగ్గుబాటి పురంధేశ్వరి, సిఎం రమేష్, సుజనా చౌదరి, విష్ణుకుమార్ రాజు, రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు, సునీత, ఇతర నేతలు పాల్గొనగా, బిజెపి మిగతా2లో...

అత్యధికంగా సామాజిక పెన్షన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో పేదలు సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి కొలుసు పార్థసారథి. ఇంటింటికి వెళ్ళి స్వయంగా లబ్ధిదారులను పలకరిస్తూ పింఛన్ల నగదును జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తో కలసి లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం, స్వంత గృహం ఉందా లేదంటే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పింఛన్లు సొమ్మును జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు కొంతమేర పొదుపు చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, గ్రామ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మిగతా2లో...



ఈ నెల 3 వరకూ 'నేతన్నల సేవలో' లబ్ధిదారుల గుర్తింపు గడువు పెంపు

- ఇంటింటికీ పాదర్శకంగా దరఖాస్తుల పరిశీలన
- త్వరలో రెండో విడత 'నేతన్నల సేవలో' అమలు
- అర్హులందరికీ ఆర్థిక సాయం అందజేస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్ర సవిత

అమరావతి, 1(నేటి మినిట్ టు మినిట్): రెండో విడత నేతన్నల సేవలో పథకం కింద ఆర్థికసాయం అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ చురుగ్గా మిగతా2లో...

అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

- బీజేపీ ఆపరేషన్ తెలంగాణకు ప్రణాళిక
- వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు
- కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోన్న కమల దళం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకూ సంసిద్ధమైన బీజేపీ
- రాష్ట్రంలో కేంద్ర మంత్రుల వరుస పర్యటనలు



హైదారాబాద్,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): తెలంగాణ కేంద్రంగా బీజేపీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో వరుస పర్యటనలు చేస్తున్నారు. గ్రేటర్, ఖైరతాబాద్ ఉప ఎన్నికతో పాటుగా పంచాయితీ ఎన్నికలకు సిద్ధం మిగతా2లో...

రాయలసీమను ప్రపంచ ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- రూ.లక్ష కోట్లతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ● రాయలసీమ రైజింగ్' ● 10 జిల్లాలు.. 201 క్లస్టర్లు.. 14.41 లక్షల హెక్టార్లకు ఉద్యాన విస్తరణ లక్ష్యం
- సాగునీరు, ఉద్యానవనం, గ్రామీణ రహదారులు, ప్రాసెసింగ్, ఎగుమతులు
- మంత్రి అచ్చెన్నాయుడు



మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

- తప్పు తేలితే శిక్షకు సిద్ధం.. నువ్వు సిద్ధమా..!?
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు రెడీ
- సిఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి సిద్ధమా?
- రేవంత్ ఏ పార్టీలో కాలు పెడితే ఆ పార్టీ మటాష్
- రాష్ట్రంలో తెలుగుదేశంను బొందపెట్టి పోయిండు
- ఏదో శత్రు దేశం మీద దండయాత్రకు పోయారా!
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



బీసీలకు అండగా నిలిచింది.. నిలిచేది మేమే...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజావేదికలో సీఎం ప్రసంగించారు. నాడు బీసీలకు రాజకీయంగా ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారని.. తాను వారికి అండగా నిలబడి ప్రోత్సహించానని సీఎం అన్నారు. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తెచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందన్నారు. తద్వారా 16,800 మంది పదవీ అవకాశాలు కోల్పోయారని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ..” ఇప్పుడు మళ్లీ మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లింది. హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. 50 శాతం కంటే రిజర్వేషన్లు పెరగకూడదని కోర్టులో వాదించారు. కోర్టు ఆ జీవోలను కొట్టేసింది. దీనిపై రేపే ఈ సుప్రీం కోర్టులో అప్పీలుకు వెళ్తున్నాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా పైకి తీసుకురావటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వ్యక్తులు.. మేం మెగా డీఎస్సీ తో ఉద్యోగాలు ఇస్తే ఆరోపణలు చేస్తున్నారు. 350 కేసులు కోర్టుల్లో వేసి నియామక ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెనుకబడిన వర్గాలపై ద్వేషంతో కోర్టులకు వెళ్లి అడ్డంకులు సృష్టించే రిజర్వేషన్లు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా బీసీలను రాజకీయంగా అండగా నిలబడే బాధ్యతను మేం తీసుకుంటాం. ఈ ప్రాంతంలో బీసీ బిడ్డ అనగాని భగవంతరావు చక్కగా పనిచేశారు. ఇప్పుడు మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ప్రజల కోసం పనిచేస్తున్నారు. బీసీలుగా నాయకులు రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించేది కూటమి ప్రభుత్వమే.” అని ముఖ్యమంత్రి అన్నారు. **జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యం”** గడచిన 28 నెలలుగా ప్రతీ నెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నాను. చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నాను. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నాను. పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం. ప్రతినెలా నాలుగు మార్లు ప్రజల ముందుకు వస్తున్నాం. ప్రతీ నెలా 1 తేదీన పేదలకు ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ల కార్యక్రమం, 9 తేదీన మీ భూమి– మీహక్కు కార్యక్రమంలో పాల్గొంటున్నాం. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఇక ప్రతిమూడో శనివారం పర్యావరణాన్ని కాపాడే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి , 4వ శనివారం సంజీవని కార్యక్రమానికి హాజరవుతున్నాను. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవకులుగా పనిచేస్తున్నాం. గడచిన రెండేళ్లుగా ప్రతీ వ్యక్తికి, ప్రతీ కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గొడ్డలి పార్టీ నేతలు ప్రజలు కొట్టిన దెబ్బకు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించారు. కష్టంతో సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తు?న్నాం. ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం అందిస్తున్నాం. పెన్షన్లకే ఇప్పటికి రూ.76 వేల కోట్లు ఖర్చు చేశాం. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు, బుల్లెట్ స్పీడ్ తో సుపరిపాలన అందిస్తున్నాం. పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాదు మానవీయ కోణంలో ఆలోచించి జీవన ప్రమాణాలు పెంచడానికి చూస్తున్నాం. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున 20 స్థాయి మందికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబా లను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకున్నాం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి)

పోస్టల్ స్టాంప్‌తో పాటు ‘100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్’ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. “నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు” అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. “ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేదుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు” అని పేర్కొన్నారు.సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. “1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్మృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన ‘ఉక్కు చట్రాన్ని’ (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు” అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో బిజేపీ పధాదికారుల సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఎపి అధ్యక్షులు పివియన్ మాధవ్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ సెప్టెంబర్ 17 మొదటి కార్యక్రమం చేపట్టాం. రక్తదాన శిబిరాలతో పాటు, ఆయుష్ సంబంధించిన మెడికల్ క్యాంప్స్ సుమారు 600 పైగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకున్నాం. అంగన్వాడీలో మనం ఆంగనకి ఉత్సవ పేరు మీదట అంగన్వాడ కార్యక్రమాలు చేస్తున్నాం. అన్ని స్కూల్స్ లో కూడా చిత్రలేఖనం వకృత్వ పోటీలు కూడా ప్రత్యేత నిర్వహిస్తున్నాం. తెలుగు యువత వాళ్ళ ఆధ్వర్యంలో మన తిరుపతి నుంచి వారణాసి వరకు ఒక యాత్ర పెట్టడం జరిగింది సేవ సంకల్ప యాత్ర పేరు మీదట మొన్ననే ప్రారంభమయింది ఇక్కడి నుంచి బైక్స్ లో వెళ్లి నరేంద్ర మోడీ యొక్క మరింత బలాన్ని చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా చేస్తుంది. ఈ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు. అక్టోబర్ ఏడవ తారీకు రాష్ట్ర వ్యాప్తంగా మన సేవా జ్యోతి యాత్ర అసెంబ్లీ నుంచి ప్రారంభం అవుతుంది సేవా జ్యోతి యాత్ర లో ప్రతి ఊర్లో ప్రజలు పాల్గొనే విధంగా చేస్తున్నాం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లో కూడా ఈ సేవా జ్యోతి యాత్ర జరుగుతుంది నరేంద్ర మోడీ సీఎంగా, పీఎం గా 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. అక్టోబర్ 17వ తారీకున ముగింపు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తాం. అలాగే ఆంధ్రప్రదేశ్ కి కేంద్ర ప్రభుత్వం ద్వారా గత 12 సంవత్సరాల పాటు చేసిన సాయాన్ని ప్రజలకు వివరిస్తాం పోలవరం ప్రాజెక్ట్ ను జాతీయ ప్రాజెక్ట్ గా డిక్లేర్ చేసి పెద్ద ఎత్తన నిధులు ఇచ్చింది త్వరలోనే ప్రారంభం కాబోతున్న తరుణంలో అక్కడ జరుగుతున్న పనులు మొత్తం దేశవ్యాప్తంగా చూపించే కార్యక్రమం చేపడతాం. విశాఖపట్నం సంబంధించిన రైల్వే జోన్ పూర్తి చేశాంరాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులు నిర్మాణాలు పూర్తి చేశాం. అమరావతిలో మనం ఏదైతే కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక రకాల నిర్మాణాలు పూర్తి చేశాం. టూరిజం ప్రమోషన్ కోసం చేస్తున్న పనులన్నీ కూడా ప్రజలకు చూపించి, వివరిస్తాం నరేంద్ర మోడీ చేసిన సేవలు, అభివృద్ధిని దేశమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ మన వైపు చూసేలా కార్యక్రమాలు చేపట్టాం. ఇవాళ అనేకమంది దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారు. ఓట్ చోరీ అంశం పై రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు. దీనికి అమిత్ షా గారు పార్లమెంట్లో జవాబు ఇచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. ప్రజలు మోడీ పాలనపై నమ్మకంతో ఉన్నారు. ప్రజలకు చెప్పిన విధంగా మోడీ అద్భుతమైన పాలనతో ప్రపంచ దేశాలే మనవైపు చూసేలా చేస్తున్నారు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేడు మోడీ పై నమ్మకంతో బీజేపీ, యన్డీఏ పక్షాలకు పట్టం కడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి పార్టీల అభ్యర్థులు గెలుపు ఖాయం. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా ఏపీలోపాలన సాగుతుంది. ప్రజలంతా కూటమికి అండగా నిలిచారు.. రేపు స్థానిక సంస్థల్లో అభివృద్ధి చేయడమే కూటమి లక్ష్యం అన్నారు.

అత్యధికంగా సామాజిక పెన్షన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ పేదలు సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో, జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జరుగు చున్నాయని అన్నారు. జిల్లాలో అక్టోబరు నెలలో 2,53,360 మంది ఫించన్లు దారులకు రూ 111.69 కోట్ల రూపాయిలు, నూజీవీడు నియోజక వర్గంలో 40,233 మందికి రూ 17.40 కోట్లు, ఒక్క చిన్న గ్రామం పల్లెర్లమూడి గ్రామంలో 670 మందికి రూ 28.72 లక్షలు రూపాయలుపంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలకు సకాలంలో పారదర్శకంగా సామాజిక భద్రతా పింఛన్లు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఒకటవ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి ఇంటి వద్దకే వెళ్ళి నగదును అందజేసేలా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టిందని తెలిపారు.

పింఛన్ల పంపిణీ ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నామని, నూరుశాతం పంపిణీ వేగవంతంగా పూర్తి చెయ్యాలని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ప్రతి నెల మొదటి తేదీన పింఛన్లు అందజేయడం జరుగుతుందని, ఒకవేళ మొదటి తేదీ ప్రభుత్వ సెలవు అయితే లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

ఈ నెల 3 వరకూ ‘నేతన్నల సేవలో’ లబ్ధిదారుల గుర్తింపు గడువు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు ఏడో తేదీ నుంచి నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. మొదటి విడతలో 71,536 మందికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. రెండో విడతలో ఆర్థిక సాయం అందించడానికి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 36,632 దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియ గడువు సెప్టంబర్ 30వ తేదీతో ముగిసిందన్నారు. ఇంకా దరఖాస్తుల పరిశీలనతో పాటు, అర్హుల గుర్తింపు పూర్తి చేయాల్సి ఉండడంతో, గడువును వచ్చే నెల మూడో తేదీ వరకూ పెంచినట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత అధికారుల దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టంచేశారు. అర్హులైన నేతన్నలందరికీ నేతన్నల సేవలో పథకం కింద ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రతి నేతన్నకూ ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు చేపడుతున్నారన్నారు. ఇప్పటికే ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని, కొత్త పెన్షన్లు కూడా త్వరలో ఇవ్వబోతున్నామని మంత్రి సవిత తెలిపారు.

పైలట్ స్మిత్ మచ్చర్‌కు ‘విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు’

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పురస్కారాన్ని ప్రకటించింది. ఆయనకు ‘విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు’ అందించనున్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ప్రకటించారు.**ప్రాణాలకు తెగించి ప్రయాణికుల రక్షణ**విమానంలో తీవ్ర పరిస్థితులు నెలకొన్న సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యంగా వ్యవహరించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడినట్లు గుజరాత్ ప్రభుత్వం పేర్కొంది. తీవ్రంగా గాయపడి రక్తస్రావం జరిగినప్పటికీ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చిన ఆయన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ప్రశంసించారు.స్మిత్ మచ్చర్ ధైర్యం, మానవతా దృక్పథం గుజరాత్‌తో పాటు దేశానికి గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆయన సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక పురస్కారాన్ని అందించనున్నట్లు తెలిపారు. **త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు** కెప్టెన్ స్మిత్ మచ్చర్ త్వరగా కోలుకోవాలని గుజరాత్ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆయన ఆరోగ్యం కోసం సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా మృత్యుంజయ మంత్ర జపం చేపట్టినట్లు సమాచారం.స్మిత్ మచ్చర్ కుటుంబం గుజరాత్‌కు చెందినదని, చాలా కాలం క్రితమే ముంబైకి వెళ్లి స్థిరపడినట్లు అధికారులు తెలిపారు. స్మిత్ ప్రస్తుతం దుబాయిలో నివసిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాయలసీమను ప్రపంచ ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

అమరావతి, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): ఒకప్పుడు కరువుకు చిరునామాగా భావించిన రాయలసీమను దేశానికే కాకుండా ప్రపంచానికే ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్’ కార్యక్రమానికి సమగ్ర కార్యాచరణ రూపొందించిందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు సంప్రదాయంగా తక్కువ ఆదాయం ఇచ్చే వర్షాధార పంటలకే పరిమితం కాకుండా, తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల వైపు అడుగులు వేయాలన్నదే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో వార్షిక వర్షపాతం పరిమితంగా ఉండటం, తరచూ కరువు పరిస్థితులు ఏర్పడటం, సాగునీటి కొరత, మార్కెట్ అనుసంధానం లోపించడం వంటి సమస్యలను ఒక్కొక్కటిగా కాకుండా నీరు నుంచి మార్కెట్ వరకు రైతుకు ఎదురయ్యే ప్రతి సమస్యకు ఒకేసారి పరిష్కారం చూపేలా సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వివరించారు.

అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అవుతున్న వేళ బీజేపీ నాయకత్వం కొత్త ప్రణాళికలతో బరిలోకి దిగుతోంది. అందులో భాగంగా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఆసక్తిగా మారుతోంది. తెలంగాణలో బీజేపీ ఈ సారి కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ అగ్రనాయకత్వం ఇప్పటికే పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించనున్నారు. అమిత్ షా పర్యటన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా భవిష్యత్ వ్యూహాలకు కీలకంగా మారుతోంది. కాంగ్రెస్ – బీఆర్ఎస్ లక్ష్యంగా అమిత్ షా తెలంగాణలో పార్టీ నేతలకు ఇప్పటికే దిశా నిర్దేశం చేసారు. కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ... ప్రత్యేకంగా తటస్థులతో మమేకం కావాలని పార్టీ ఆదేశించింది. కాగా, తెలంగాణలో పార్టీ కార్యాచరణ పైన ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోవడానికి “సడక్ సే సదన్ తక్” కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో అమిత్ షా కరీంనగర్, మెదక్ జిల్లాలలో పర్యటించనున్నారు. కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజ్ లో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా అమిత్ షా పర్యటన సాగనుందని పార్టీ నేతలు చెబుతున్నారు. అమిత్ షా పర్యటన ద్వారా పార్టీ క్యాడర్‌లో జోష్ నింపాలని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వ్యూహం సిద్ధం చేస్తున్నారు. దీంతో, అమిత్ షా పర్యటన పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

హైదరాబాద్,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కె. చంద్రశేఖర్‌రావు కుటుంబం, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపై సిట్టింగ్ హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించేందుకు సిద్ధమా అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఇరువర్గాల కుటుంబాల ఆస్తులు, భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించేలా స్వతంత్ర న్యాయ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ప్రత్యేక దర్యాప్తు బృందాల కంటే సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ జరగాలని ఆయన పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తమకు విశ్వాసం ఉందని, ఇరువర్గాలకూ ఒకే విధమైన ప్రమాణాలతో విచారణ జరగాలని కోరారు.**పుట్టినప్పటి నుంచి ఆస్తులపై పరిశీలన** కేసీఆర్ కుటుంబ ఆస్తులను ఆయన జన్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు పరిశీలించినట్లే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులను కూడా ఆయన జన్మించినప్పటి నుంచి ప్రస్తుత పరిస్థితి వరకు పరిశీలించాలని కేటీఆర్ ప్రతిపాదించారు. భూముల కొనుగోళ్లు, ఆస్తుల వివరాలు, వాటి పెరుగుదల, సంబంధిత లావాదేవీలను విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపై వస్తున్న ఆరోపణలకు అధికారిక పత్రాలు, భూ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లు తదితర ఆధారాల ద్వారా స్పష్టత రావాల్సి ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తమ పార్టీ నేతలు ఎన్నికల సమయంలో సమర్పించిన ఆస్తుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. **ఎర్రవల్లి భూముల అంశంపై కేటీఆర్ వ్యాఖ్యలు** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఉన్న భూములపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో కేటీఆర్ ఈ సవాల్ చేశారు. కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని, అదే సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తులపై కూడా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎర్రవల్లి భూముల విషయంలో భూమి విస్తీర్ణంపై వేర్వేరు సంఖ్యలు ప్రస్తావనకు వచ్చిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ అంశంలో వాస్తవాలను అధికారిక భూ రికార్డులు, విచారణ ద్వారానే తేల్చాలని ఆయన పేర్కొన్నారు. ఆరోపణలు, రాజకీయ ప్రకటనల ఆధారంగా తుది నిర్ణయాలకు రావడం కంటే న్యాయపరమైన ప్రక్రియ ద్వారా వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆయన వాదించారు. **రెండు ప్రభుత్వాల కాలంలోని భూములపైనా విచారణ** గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ కాలంలో అమలైన ధరణి వ్యవస్థతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో అమలవుతున్న భూ భారతి వ్యవస్థలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న భూ లావాదేవీలు, భూ రికార్డుల అంశాలను కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇరువైపులా ఒకే విధమైన ప్రమాణాలతో పరిశీలన జరగాలని ఆయన పేర్కొన్నారు. తమ కుటుంబం లేదా పార్టీ నేతల ఆస్తుల్లో అక్రమాలు ఉన్నట్లు న్యాయ విచారణలో తేలితే చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ఇదే విధంగా ముఖ్యమంత్రి కూడా న్యాయ విచారణకు అంగీకరించాలని ఆయన సవాల్ చేశారు.

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన కలెక్టర్

● పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలి: కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



బత్తలపల్లి,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదును నేరుగా అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ పింఛన్ అందకుండా ఉండకూడదని, గ్రామస్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్దేశిత సమయంలో పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎం.పైపల్లె విద్యార్థిని ఎంపిక


- ప్రవల్లికకు జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ అభినందనలు



ఐరాల, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): ఐరాల మండలం ఎం.పైపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎస్. ప్రవల్లిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. సమగ్ర శిక్ష, చిత్తూరు ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.ప్రవల్లిక గత ఏడాది జాతీయ వినియోగదారుల దినోత్సవం, యోగాంధ్ర పోటీల్లోనూ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. భానుప్రసాద్‌రావు, మండల విద్యాశాఖ అధికారి రుశేంద్రబాబు, ఉపాధ్యాయ బృందం ప్రవల్లికను అభినందించారు.

కాణిపాకం గణనాథుని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

- కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



ఐరాల, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది మంత్రికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ మణి నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, స్వామివారి చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఐరాల మండల అధ్యక్షుడు గంగారావు హరిబాబు నాయుడు, మాజీ జడ్పీటీసీ ఎం. లత బాబు నాయుడు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు కృష్ణవేణి, వసంత, సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, సీఐ శ్రీధర్ నాయుడు, ఎస్ఐ నరసింహులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, చిత్తూరు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు తాడిపత్రి డీఎస్పీగా బదిలీ

- తాడిపత్రి సబ్‌డివిజన్ బాధ్యతలు అప్పగింత



తాడిపత్రి, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్):అనంతపురం డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను తాడిపత్రి సబ్‌డివిజన్ డీఎస్పీగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.తాడిపత్రి సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సంబంధించిన పోలీసు చర్యల పర్యవేక్షణ బాధ్యతలను ఆయన చేపట్టనున్నారు. సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం డీఎస్పీగా పనిచేసిన అనుభవం ఉన్న చంద్రశేఖర్‌కు తాడిపత్రి బాధ్యతలు అప్పగించినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం సబ్‌డివిజన్ పరిధిలో పోలీసు కార్యకలాపాలపై పర్యవేక్షణ కొనసాగనుంది.

బీసీలకు చంద్రబాబు వెన్నుపోటు..
హైకోర్టు సాక్షిగా బట్టబయలు

సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవోలు ఇచ్చారని ఆరోపణ

జీవోలతోనే కాలయాపన.. బీసీలను మభ్యపెట్టేందుకు రాజకీయ డ్రామా: రమేష్ గౌడ్



అనంతపురం, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోల విషయంలో హైకోర్టు తాజా పరిణామాలను ప్రస్తావిస్తూ ఆయన ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చంద్రబాబు ప్రభుత్వం జీవోలు జారీ చేసిందని రమేష్ గౌడ్ తెలిపారు. అయితే ఈ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు.**చట్టం చేయకుండా.. జీవోలతోనే కాలయాపన** బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం గత కొన్ని రోజులుగా చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా కేవలం జీవోలకే పరిమితమైందని రమేష్ గౌడ్ విమర్శించారు. ఆ జీవోలు న్యాయస్థానంలో నిలబడవని తెలిసినా ప్రభుత్వం వాటిని జారీ చేసిందని ఆయన ఆరోపించారు. హైకోర్టు ఈ రిజర్వేషన్ జీవోలను కొట్టివేస్తుందనే విషయం ప్రభుత్వానికి ముందే తెలుసని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామనే ప్రచారం కోసం జీవోలు జారీ చేయడం రాజకీయ నాటకమేనని విమర్శించారు. **ఎన్నికల్లో ఓటమి భయంతోనేనా?** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదనే అంచనాతోనే బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రమేష్ గౌడ్ ఆరోపించారు.బీసీలకు నిజంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే, న్యాయపరమైన చిక్కులు లేకుండా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.**బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం** జీవోల పేరుతో బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రమేష్ గౌడ్ మండిపడ్డారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాన్ని ఎన్నికల రాజకీయాలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు.''బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే కేవలం జీవోలు జారీ చేయడం కాదు.. న్యాయపరమైన అడ్డంకులు లేకుండా చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలి'' అని ఆయన డిమాండ్ చేశారు.**హైకోర్టు పరిణామాలతో రాజకీయ దుమారం** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలపై హైకోర్టులో చోటుచేసుకున్న పరిణామాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయని రమేష్ గౌడ్ అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రమేష్ గౌడ్ కోరారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమం



అనంతపురం, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మహాలయపక్షాలను పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతించిన పెద్దవారిని పితృదేవతలను స్మరించుకుంటూ వారి కొరకు ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమాన్ని ఈ అక్టోబర్ 4వ తేదీన సంగమేష్ నగర్ లోని శిరిడి సాయిబాబా దేవాలయంలో జరుగును. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారుఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతించిన మన పూర్వీకులను స్మరించుకోవడం వారికి మనం ఇచ్చే నిజమైన గౌరవం అని వారి ఆశీస్సులను తప్పనిసరిగా తీసుకోవాలని అందుకొరకు మహాలయ పక్షంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి హోమంలో పాల్గొనాలని ఆయన కోరారు.సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ మనకు శరీరం , గోత్రం, సంస్కృతి సంప్రదాయాలు, ఆస్తిపాస్తులు ఎన్నో మనకు ఇచ్చినటువంటి పూర్వీకులను స్మరించుకోవడం కొరకే ఈ మహాలయ పక్షాలు ఏర్పాటు చేశారని ఈనెల నాలుగో తేదీన సంగమేష్ నగర్ లోని శ్రీ షిరిడి సాయి దేవాలయం నందు నందు ఈ కార్యక్రమం జరుగును అని ఆసక్తిగలవారు డాక్టర్ విజయ సాయికుమార్ 8712345520 లో సంప్రదించవలెనని ఆయన కోరారుకార్యక్రమంలో కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా మచ్చా నర్సింహులు నాగభూషణం ప్రవీణ్ అమ్మ కృష్ణమూర్తి సాయి ట్రస్ట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు


నాసిరకం విత్తనాలతో మొక్కజొన్న పంటకు నష్టం!

రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి.. దిగుబడి లేక రైతుకు తీవ్ర నష్టం

కంపెనీ ప్రతినిధులు పరిశీలించినా పరిష్కారం శూన్యం

కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని రైతు మురళి విజ్ఞప్తి





నార్పల, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): నాసిరకం మొక్కజొన్న విత్తనాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని నార్పల మండలం మాలవాండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు మురళి ఆవేదన వ్యక్తం చేశారు. పంటపై ఆశలు పెట్టుకుని అప్పులు చేసి సాగు చేసిన తమ కుటుంబానికి ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు.రైతు మురళి తెలిపిన వివరాల ప్రకారం.. మాలవాండ్లపల్లి గ్రామంలో నాలుగున్నర ఎకరాల భూమిని గుత్తకు తీసుకుని మొక్కజొన్న పంట సాగు చేశారు. అనంతపురం నగరంలోని రేవతి సీడ్స్ దుకాణంలో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి పొలంలో విత్తారు. విత్తనాల కొనుగోలు, సాగు ఖర్చుల కోసం సుమారు రూ.2 లక్షలు ఖర్చు కాగా, భూమి గుత్తకు రూ.లక్ష చెల్లించినట్లు తెలిపారు. మొత్తంగా రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు. **కంకులు వచ్చినా.. గింజలు లేవు**సాగు చేసి ఇప్పటికే మూడున్నర నెలలు గడిచినా పంటలో కంకులు సక్రమంగా ఏర్పడలేదని మురళి తెలిపారు. పొలంలో అక్కడక్కడ వచ్చిన కంకులు కూడా పూర్తిస్థాయిలో ఎదగలేదని, వాటిలో గింజలు లేకపోవడంతో దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నర ఎకరాల్లో సాగు చేసిన పంట మొత్తం నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.**రెండుసార్లు పరిశీలన.. హామీలకే పరిమితం**పంటలో సమస్యను గుర్తించిన వెంటనే విత్తనాలు విక్రయించిన దుకాణదారులు, సంబంధిత కంపెనీ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు రైతు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు, దుకాణదారులు రెండుసార్లు పొలానికి వచ్చి పంటను పరిశీలించినట్లు చెప్పారు. అయితే ప్రతిసారి సమస్యను పరిష్కరిస్తామని, తిరిగి వస్తామని చెప్పి వెళ్లిపోయారని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.రైతుల తప్పిదం ఏమీ లేదని సంబంధిత ప్రతినిధులు చెబుతున్నప్పటికీ, పంట నష్టానికి పరిహారం చెల్లించేందుకు మాత్రం ముందుకు రావడం లేదని మురళి వాపోయారు. **అప్పులు చేసి సాగు.. ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులు** పంట మంచి దిగుబడి వస్తుందనే ఆశతో పెట్టుబడి కోసం అప్పులు చేశామని, తీరా పంట చేతికి వచ్చే సమయంలో పూర్తిగా దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయామని రైతు తెలిపారు. పెట్టుబడి మొత్తం పోవడంతో పాటు అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. **కలెక్టర్ జోక్యానికి విజ్ఞప్తి** తమ సమస్యపై పలుమార్లు సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదని మురళి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో పంటను పరిశీలింపజేసి, విత్తనాల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పంట నష్టాన్ని అధికారికంగా అంచనా వేసి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విత్తనాలు విక్రయించిన ప్రైవేట్ దుకాణం, సంబంధిత విత్తన కంపెనీపై నిబంధనల ప్రకారం విచారణ జరిపి బాధ్యత నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన రైతుకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని కోరారు.

30 ఇయర్స్ ఇండస్ట్రీ శిల్పారామం

- శిల్పారామానికి 30 ఏళ్లు
- 30 ఏళ్ల శిల్పారామం.. మళ్లీ గుర్తొచ్చిన పాత జ్ఞాపకాలు
- శిల్పారామానికి 30 ఏళ్లు.. జ్ఞాపకాలతో మళ్లీ తెరపైకి ప్రభాకర్ చౌదరి
- శిల్పారామం నాది కాదు.. ప్రజలదే అంటూనే క్రెడిట్ మాత్రం నాదే
- 30 ఏళ్ల తర్వాత శిల్పారామం గుర్తొచ్చింది.. సహపంక్తి భోజనానికి 10 వేల మంది
- భూమిపూజకు 30 ఏళ్లు.. రాజకీయ భరోసాలకు మాత్రం లెక్కేలేదు
- 'నేను సామాన్య కార్యకర్తనే'.. కానీ ప్రెస్‌మీట్ మాత్రం మాజీ ఎమ్మెల్యే హోదాలోనే...?
- విభేదాల్లేవ్.. వారసత్వ రాజకీయాల్లేవ్.. టికెట్లపై మాత్రం ఫుల్ క్లారిటీ
- కుమారుడు రాజకీయాల్లోకి రాడు.. కార్యకర్తలే రాజకీయ వారసులట
- శిల్పారామం 30 ఏళ్ల వేడుక.. రాజకీయ జ్ఞాపకాల లీ-రిలీజ్
- 'పార్టీ కార్యకర్తకు అన్యాయం చేయదు'.. టికెట్ ఎవరికో వేచి చూడాల్సిందే
- శిల్పారామం సెంటిమెంట్‌తో 30 ఏళ్ల పాత ఫైల్ ఓపెన్
- 30 ఏళ్ల శిల్పారామం.. రాజకీయంగా కొత్త సందేశం
- శిల్పారామం వేదికగా పాత రాజకీయాల కొత్త పంచాంగం
- 30 ఏళ్ల శిల్పారామం.. మళ్లీ మొదలైన టికెట్ల తత్వబోధ
- సామాన్య కార్యకర్తనంటూ.. మాజీ ఎమ్మెల్యే మార్కు ప్రకటనలు
- వారసుడు రాడు.. వారసత్వం మాత్రం కొనసాగుతుందా?
- శిల్పారామం వేడుకా.. రాజకీయ లీ-ఎంట్రీ సంకేతమా?
- 10 వేల మందికి సహపంక్తి.. మాటల్లో మాత్రం కార్యకర్తలకే పెద్దపీట



అనంతపురం, అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): నగర శివారులోని శిల్పారామం అభివృద్ధిలో అనంతపురం నగర ప్రజల పాత్ర మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. శిల్పారామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. **నగర ప్రజల శ్రమదానం మరువలేనిది** అనంతపురం నగరంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా శిల్పారామం నిర్మాణంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ప్రభాకర్ చౌదరి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం తనకు అవకాశం కల్పించిన సమయంలో శిల్పారామాన్ని నిర్మించి అభివృద్ధి చేశానన్నారు. 1995 డిసెంబర్ 18న శిల్పారామానికి భూమిపూజ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో నగర ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానం చేసి సహకరించారని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే శిల్పారామం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. **30 ఏళ్ల సందర్భంగా భారీ కార్యక్రమం** శిల్పారామం నిర్మాణానికి నేటితో 30 ఏళ్లు పూర్తయ్యాయని ప్రభాకర్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 18న 10 వేల మందికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్యకర్తలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. **కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది** తనను నమ్ముకున్న కార్యకర్తకు టీడీపీ పార్టీ ఎప్పటికీ అన్యాయం చేయదని ప్రభాకర్ చౌదరి అన్నారు. వైసీపీ హయాంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు టికెట్లు ఇచ్చే విషయంలో పార్టీ తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. **నాకు ఎవరితోనూ విభేదాలు లేవు** తనకు ఎవరితోనూ విభేదాలు లేవని ప్రభాకర్ చౌదరి స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయ వారసత్వం గురించి కూడా ఆయన స్పందిస్తూ తన కుమారుడు రాజకీయాల్లోకి రాడని తెలిపారు. **నేను సామాన్య కార్యకర్తనే** తాను ఎప్పటికీ సామాన్య కార్యకర్తనేనని ప్రభాకర్ చౌదరి అన్నారు. ప్రస్తుతం నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. **ప్రజలు టీడీపీని ఆదరిస్తారనే నమ్మకం** రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీని ఆదరిస్తారనే నమ్మకం తనకు ఉందని ప్రభాకర్ చౌదరి అన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు. **ప్రజలకు రుణపడి ఉన్నా** శిల్పారామం నిర్మాణంలో భాగస్వాములైన ప్రజలకు, అప్పట్లో పనిచేసిన కార్మికులకు, నగరవాసులకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని ప్రభాకర్ చౌదరి అన్నారు. శిల్పారామం 30 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. **జ్యోతిష్యం కాదు.. రాజకీయాల్లో కొత్త లెక్కలు 'ఎన్ని గెలుస్తామో నేను చెప్పను..** ప్రజలే నిర్ణయిస్తారు' మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఎన్నికల్లో ఎన్ని స్థానాలు గెలుస్తారనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. "నేను జ్యోతిష్యం కాదు.. అన్ని గెలుస్తాం, ఇన్ని గెలుస్తామని చెప్పను. అంతా ప్రజానికమే నిర్ణయిస్తుంది" అంటూ వ్యాఖ్యానించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. **'ఇప్పుడేం మాట్లాడను'.. కానీ మాటల్లో మాత్రం రాజకీయ సందేశం** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలపై ముందుగానే జోస్యం చెప్పడం తన పని కాదన్నట్టుగా ప్రభాకర్ చౌదరి వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పే అంతిమమని పేర్కొంటూ, ప్రస్తుతం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి అంచనాలు వెల్లడించబోనని స్పష్టం చేశారు. అయితే 'ఎన్ని గెలుస్తాం.. ఎన్ని ఓడిపోతాం' అనే లెక్కల జోలికి వెళ్లకుండా చేసిన ఈ వ్యాఖ్యలే మరో కొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి అన్న అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. **లెక్కలు చెప్పకుండా.. లెక్కలేనన్ని ప్రశ్నలు** "నేను జ్యోతిష్యం కాదు" అంటూ ఫలితాలపై అంచనాలు చెప్పకుండా తప్పించుకున్నారా? లేక ఎన్నికల ఫలితాలపై ముందుగానే ఎలాంటి అంచనాలు వ్యక్తం చేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించారా? అన్న చర్చ సాగుతోంది. ప్రజలే నిర్ణయిస్తారని చెప్పడంతో ఫలితాల బాధ్యతను కూడా పూర్తిగా ప్రజా తీర్పుకే వదిలేసినట్టయిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. **'అన్ని గెలుస్తాం' అన్న మాటకు బ్రేక్** సాధారణంగా రాజకీయ నేతలు ఎన్నికల ముందు "అన్ని స్థానాల్లో విజయం సాధిస్తాం.. తిరుగులేని మెజారిటీ వస్తుంది" అంటూ ధీమా వ్యక్తం చేయడం పరిపాటి. అందుకు భిన్నంగా ప్రభాకర్ చౌదరి మాత్రం ఎన్ని గెలుస్తామనే సంఖ్యను చెప్పకుండా "నేను జ్యోతిష్యం కాదు" అంటూ చేసిన వ్యాఖ్య రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. **మాట తక్కువ.. మర్మం ఎక్కువ...?** ఎన్నికలపై అంచనాలు చెప్పకుండా ప్రజల తీర్పుకే వదిలేయడం ద్వారా మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో 'మాట తక్కువ.. మర్మం ఎక్కువ' అన్న చర్చకు కారణమవుతున్నాయి. అసలు ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది మాత్రం ప్రజా తీర్పు తర్వాతే తేలనుంది.

నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): నంద్యాల మండలం పోలూరు గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , అధికారులు , సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులకు , కార్యకర్తలకు, అభిమానులకు , ప్రజలలు పాల్గొన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: మంత్రి ఎన్ఎండి ఫరూక్

- నంద్యాల 28వ వార్డు నౌమాన్ నగర్‌లో 'స్వచ్ఛతా హీ సేవా' అవగాహన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- 'ఒక రోజు - ఒక గంట' నినాదంతో పట్టణ పరిశుభ్రతకు నడుం బిగించాలి: మంత్రి ఫరూక్ పిలుపు



నంద్యాల,అక్టోబర్ 1(నేటి మినిట్ టు మినిట్): నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం 28వ వార్డు నౌమాన్ నగర్ నందు నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ప్రచారం నుంచి కార్యాచరణ దిశగా – ప్రజల భాగస్వామ్యంతో పరిశుద్ధమైన భారత్' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ స్వయంగా పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి నైతిక, సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. "ఒక రోజు – ఒక గంట: అందరం కలిసి మన నంద్యాలను స్వచ్ఛ నంద్యాలగా తీర్చిదిద్దుదాం" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెత్తాచెదారాలను రోడ్లు, డ్రైనేజీలలో వేయకుండా తడి–పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు. నంద్యాల పట్టణాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పురపాలక యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని, ప్రజల సహకారం ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధించగలమని మంత్రి ఫరూక్ తెలిపారు . అభివృద్ధి పనులతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యతని తెలిపారు. నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, 28వ వార్డు టిడిపి ఇంచార్జి మాజీ కౌన్సిలర్ కృపాకర్, కొండారెడ్డి, మునియార్ ఖలీల్ , దేవనగర్ దిలీప్, జార్జ్, శరత్, భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ఇన్–చార్జ్, నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782, HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.